మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త



# టిడిఎస్ నిబంధనలపై అవగాహన ఉండాలి

## -అదనపు కలెక్టర్ చంద్రశేఖర్




అధికారులకు టిడిఎస్‌పై అవగాహన కల్పిస్తున్న అదనపు కలెక్టర్

**సంగారెడ్డి మున్సిపాలిటి, డిసెంబరు 20, ప్రభాతవార్త:**
ఆదాయ పన్ను, టిడిఎస్ నిబంధనలపై డ్రాయింగ్ అండ డిస్బర్సింగ్ అధికారులు పూర్తి స్థాయిలో అవగాహన కల్గి ఉంటేనే టిడిఎస్ రిటన్స్ నిర్ణీత సమయంలోగా సజావుగా సమర్పించగలుగుతారని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని కలెక్టరేట్ కార్యాలయంలో బుధవారం ఆదాయపు పన్ను శ్రాఖ టిడిఎస్ విభాగం హైద్రాబాద్ వారి ఆధ్వర్యంలో సంగారెడ్డి, అందోల్, జహీరాబాద్, నారాయణఖేడ్ డివిజన్‌ల పరిధిలోని అన్ని శాఖల డిడిఓలకు ఆదాయపు పన్ను, టీడిఎస్ నిబంధనలపై వర్క్‌షాప్ నిర్వహించారు.ఆదాయపు పన్ను శాఖ హైద్రాబాద్ కార్యాలయం ఇన్‌కం టాక్స్ అధికారి మానస్ రంజన్ మోహర మాట్లాడుతూ నిర్ణీత సమయంలోగా టీడీఎస్ రిటర్న్‌లు సమర్పిచాలన్నారు. టీడీఎస్ రిటర్న్ మొదటి క్వాటర్‌కు సంబంధించి జులై 31 లోగా, రెండవ క్వార్టర్ అక్టోబరు 31లోగా, మూడవ క్వార్టర్ జనవరి 31, నాల్గవ క్వార్టర్ తదుపరి ఆర్థిక సంవత్సరం మే 15లోగా సమర్పించాలన్నారు. టీడీఎస్ రిటర్న్లు దాఖలు చేయడంలో ఏవేని సమస్యలు ఉంటే ఎన్ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకుని లాగిన్ అయి క్లారిఫికేషన్ పొందాలని సూచించారు. ఈ సందర్భంగా డిడిఓలు తమ సందేహాలకు అధికారి నివృతి చేశారు. కార్యక్రమంలో జిల్లా ట్రెజరీ అధికారి కవిత, జిల్లాలోని అన్ని శాఖల డిడిఓలు, హైద్రాబాద్ ఇన్‌కం టాక్స్ కార్యాలయ అధికారి పావల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీలకు రిజర్వేషన్ కల్పించండి

**హుస్నాబాద్(కోహెడ), డిసెంబరు20, ప్రభాతవార్త** : హుస్నాబాద్ నియోజకవర్గంలోని కోహెడ మండలం సముద్రాల గ్రామానికి గడిచిన 60ఏండ్ల నుండి ఒక్కసారి కూడా సర్పంచ్ ఎన్నికల్లో ఎస్సి రిజర్వేషన్ రాలేదని,వచ్చే సర్పంచ్ ఎన్నికల్లో ఎస్సిలకు రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ బుధవారం రోజున సముద్రాల అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఎస్సి కుటుంబాలు దాదాపు 80 ఉండగా అందులో 300ల పైచిలుకు ఓటర్లు ఉన్నారన్నారు.గడిచిన ఏ ఎన్నికల రిజర్వేషన్‌లు చూసినా బిసి మహిళా,బిసి జనరల్,జనరల్‌కు రిజర్వేషన్ వచ్చిందని ఈ సారి గ్రామ సర్పంచ్ రిజర్వేషన్ ఎస్సిలకు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.దరఖాస్తు ఇచ్చిన వారిలో వేల్పుల పెద్ద రాజయ్య,వేల్పుల వెంకటయ్య,వేల్పుల సంపత్,వేల్పుల ప్రసన్న కుమార్,చిన్న శ్రీనివాస్,కొండని సంతోష్,అందె మోహన్,ఆరె శ్రీనివాస్,వేల్పుల రాంబాబు,చింతకింది పద్మతో పాటు తదితరులు ఉన్నారు.

# 22న మాజీ సైనికులతో ముఖాముఖీ

**సంగారెడ్డి మున్సిపాలిటి, డిసెంబరు 20, ప్రభాతవార్త:**
ఈ నెల 22వ తారీఖున జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని కలెక్టరేట్ కార్యాలయంలో మాజీ సైనికుల ముఖాముఖీ సమావేశం నిర్వహించనున్నట్లు ఉమ్మడి మెదక్ జిల్లా ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారి యస్ సత్యశ్రీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 22న నిర్వహించే ముఖాముఖీ కార్యక్రమానికి వెల్లింగ్ టన్ లోని మద్రాస్ రెజిమెంటల్ నుంచి అధికారులు హాజరవుతున్నారన్నారు. మద్రాస్ రెజిమెంటల్ సెంటర్‌లో పదవీ విరమణ పొంది ఉమ్మడి జిల్లాలో నివాసం ఉంటున్న మాజీ సైనికుల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ముఖాముఖీ కార్యక్రమానికి ఉమ్మడి మెదక్ జిల్లాలోని మాజీ సైనికులు, వారి కుటుంబ సభ్యులు హాజరై సమావేశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# జిల్లాకు మంచి పేరు తీసుకొద్దాం

**-ఆవేశంతో అనాలోచిత నిర్ణయాలు తీసుకొని జీవితాలు పాడు చేసుకోవద్దు**
**-విధి నిర్వహణ, కుటుంబాన్ని సమానంగా చూసుకోవాలి**
**-అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాసరావు**



ఇంట్రాక్టివ్ సెషన్ సమావేశంలో మాట్లాడుతున్న అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాసరావు

**చిన్నకోడూరు, డిసెంబర్ 20, ప్రభాతవార్త :** ఇటీవల అకుల నరేష్ ఏఆర్ కానిస్టేబుల్ భార్య, పిల్లలను కాల్చడంతో పాటు అతను కూడా ఆత్మహత్య చేసుకోవడం దురదృష్టకరమైన సంఘటన అని సంఘటన అందరినీ ఎంతో దిగ్భ్రాంతికి గురి చేసిందని అడిషనల్ డీసీపీ అడ్మిన్ అందె శ్రీనివాసరావు అవేదన వ్యక్తం చేశారు. మండల పరిధిలోని పెద్దకోడూరు గ్రామ శివారులో ఉన్న సిఏఆర్ హెడ్ క్వార్టర్‌లో పై అధికారుల అదేశాల మేరకు ఏఆర్ సిబ్బంది అధికారులతో ఇంట్రాక్టివ్ సెషన్ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ పాటించాలన్నారు. తల్లిదండ్రులను కుటుంబాన్ని విధి నిర్వహణను సమానంగా చూసుకొని బ్యాలెన్స్ జీవితం గడపాలన్నారు. కుటుంబం పిల్లలు మనం అందరం సంతోషంగా జీవించడం చాలా ముఖ్యమన్నారు. మానవ జీవితంలో నలుగురు మెచ్చుకునేలా జీవించాలన్నారు. ఎన్నో పరీక్షలలో నెగ్గిన తర్వాత ఉద్యోగం సాధించిన విషయాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. శిక్షణా కాలంలో మనసు శరీరం మైండ్ ఏకం చేసి మనకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. పోలీసుశాఖలో క్రమశిక్షణకు పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. విధి నిర్వహణలో కానీ జీవితంలో కానీ క్రమశిక్షణ తప్పితే జీవితం ఎలా మారుతుందో సమాజంలో ఎన్నో ఉదాహరణలు ఉన్నాయన్నారు. క్రమశిక్షణకు మారు పేరుగా పోలీసుశాఖ నిలుస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ రోల్ మోడల్‌గా నలుగురికి అదర్శంగా జీవించాలన్నారు. తల్లిదండ్రులను, భార్య పిల్లలను, గురువులను ఎప్పుడూ ప్రేమించాలన్నారు. జీవితం విలువ, డబ్బు విలువ ప్రతి ఒక్కరికి తెలిసి ఉండాలన్నారు. విధి నిర్వహణను ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. అందరం ఒక కుటుంబం లాగా విధులు నిర్వహించి జిల్లాకు మంచి పేరు తీసుకరావాలన్నారు. అవేశంతో అనాలోచిత నిర్ణయాలు తీసుకొని జీవితాలు పాడు చేసుకోవద్దన్నారు. క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తున్న అధికారులకు, సిబ్బందికి అవార్డులు, రివార్డులు అందజేస్తమన్నారు. పోలీసు ఉద్యోగ రీత్యా ఒత్తిడి ఉంటుందని అరోగ్యంగా ఉండానికి సిబ్బంది ప్రతి రోజు రన్నింగ్, వాకింగ్, యోగా చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఆర్ పోలీసు అధికారులు రామచంద్రరావు,ధరణికుమార్, ప్రసాద్, శ్రీనివాస్, రాజేష్, రోహిత్, రంజీత్, సురేష్, వెంకటరమణ, బాలకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తునికి మహేష్ డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం కలెక్టరేట్ ఎదుట ఆందోళన నిర్వహించి సీనియర్ అసిస్టెంట్ కొండయ్యకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 499 గ్రామ ప ంచాయతీలలో సుమారు వేల మంది గ్రామ పంచాయతీ ఉద్యోగులు, కార్మికులు పని చేస్తున్నారని తెలిపారు. గ్రామాలలో పారిశుద ్యం, మంచినీటి సరఫరా, వీధి దీపాలు, డంపింగ్ యార్డ్స్,పల్లె ప్రకృతి వనలు, వైకుంఠ ధామాలు తదితర పనుల్లో నిత్యం శ్రమిస్తూ గ్రామీణ ప్రాంతాలలో ఎలాంటి అనారోగ్యాలు రాకుండా ప్రజలకు సేవలందిస్తున్నారని తెలిపారు. కార్మికుల్లో చాలా వరకు దళితులు,



కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న దృశ్యం

బలహీన వర్గాలకు చెందిన పేద వారే ఉన్నారని వివరించారు. జిల్లాలో 5 నుంచి 12 నెలలుగా వేతనాలు చెల్లించడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు నెలకు రూ.8500ల వేతనాన్ని చెల్లింస్తుందన్నారు. 12 నెలలుగా వేతనం ఇవ్వకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గ్రామ పంచాయతీలలో ప్రజల అవసరాల మేరకు అదనంగా కార్మికులను నియమించి పాత కార్మికుల జీతాలను అదనపు కార్మికులకు కలిపి పంచి ఇవ్వడంతో నెలకు రూ.3,500 నుంచి రూ.4 వేల మాత్రమే ఒక కార్మికునికి నెల వేతనం వస్తుందన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని పలు మార్లు అధికారులకు విన్నవించిన ఫలితం శూన్యమన్నారు. కార్మికులకు రూ. 5 లక్షల బీమా, చనిపోయిన కార్మికులకు రూ. 5 వేల నుంచి రూ. 10 వేలకు పెంచుతూ గత ప్రభుత్వం ఇచ్చిన జీవో నేటికీ అధికారులు అమలు చేయడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కార్మికులకు న్యాయం చేయాలని లేనియెడల ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు రాజనర్సు,శంకర్, నరేష్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శిని కలిసిన మున్సిపల్ కమిషనర్లు



హైద్రాబాద్‌లో రాష్ట్ర మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శిని, హైద్రాబాద్ కమీషనర్ ను పుష్పగుచ్ఛాలు అందజేస్తున్నమున్సిఫల్ ఉద్యోగుల రాష్ట్ర కన్వీనర్ ప్రభాకర్, మున్సిపల్ కమీషనర్ వెంకట్‌గోపాల్ తదితరులు

**నర్సాపూర్, డిసెంబర్ 20.ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర మున్సిఫల్ పరిపాలనా శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్ మరియు పురపాలక పరిపాలన శాఖ హైద్రాబాద్ కమీషనర్,సంచాలకులు హరిచందన దాసరి లను బుదవారం తెలంగాణ రాష్ట్ర మున్సిఫల్ శాఖ ఉద్యోగుల కార్యవర్గ రాష్ట్ర కన్వీనర్ ప్రబాకర్, నర్సాపూర్ మున్సిఫల్ కమీషనర్ ఆర్.వెంకట్‌గోపాల్ తో పాటు మున్సిఫల్ ఉద్యోగల సంఘ సభ్యులు హైద్రాబాద్‌లో వారిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ పరిపాలనా శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్ మరియు పురపాలక పరిపాలన శాఖ హైద్రాబాద్ కమీషనర్,సంచాలకులు హరిచందన దాసరి లునూతనంగా పదవీ బాద్యతలు చేపట్టిన సందర్భంగా వారికి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలోతెలంగాణ రాష్ట్ర మున్సిఫల్ శాఖ ఉద్యోగుల కార్యవర్గ రాష్ట్ర కన్వీనర్ ప్రబాకర్, నర్సాపూర్ మున్సిఫల్ కమీషనర్ ఆర్.వెంకట్‌గోపాల్ లతో పాటుతెలంగాణ మున్సిపల్ ఉద్యోగులు సంఘం వివిద జిల్లాల అధ్యక్షులు,కార్యదర్శులు పాల్గొన్నారు.

# నీట మునిగి తండ్రీ కొడుకుల మృతి



ప్రమాదావశాస్తు నీటిలో మునిగి మృతి చెందిన తండ్రీ కొడుకులను పరిశీలిస్తున్న ఎస్ఐ

**హత్నూర, డిసెంబరు 20, ప్రభాతవార్త:** చేపలు పట్టేందుకు వెళ్లి ప్రమాదావశాస్తు చెరువులో పడి తండ్రీ కొడుకులు మృతి చెందిన సంఘటన మండలంలోని తుర్కల్ ఖానాపూర్ గ్రామ శివారులోని చెరువులో చోటు చేసుకుంది. ఎస్ఐ కె సుభాష్ కథనం ప్రకారం ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని సాధుల్‌నగర్ గ్రామానికి చెందిన తండ్రీ కొడుకులు చెక్కల ప్రభు (46), నాగరాజ్ (23)లు మంగళవారం సాయంత్రం తుర్కల్ గ్రామ శివారులోని చెరువులో చేపలు పట్టేందుకు వెళ్లి చెరువులో చేపలు పడుతున్న క్రమంలో ప్రమాదావశాస్తు చెరువులో పడి తండ్రీ కొడుకులు మృత్యువాత పడ్డారన్నారు. మంగళవారం రాత్రి అయినా తండ్రీ కొడుకులు ఎంతకూ ఇంటికి తిరిగి రాకపోవడంతో గ్రామంలో వెతికాడినా ప్రయోజనం లేకుండా పోయినా ఊర చెరువు వద్ద పరిశీలించగా చెరువులో తండ్రీ కొడుకుల శవాలు కానవచ్చాయన్నారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ కె సుభాష్ సంఘటన స్థలానికి చేరుకుని శవాలను పోస్టుమార్టం నిమిత్తం నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎసై సుభాష్ వివరించారు.

# సర్కార్ తోట సర్వేను అడ్డుకున్న గ్రామస్తులు

**రాయపోల్,డిసెంబర్20 ప్రభాతవార్త**
సర్కార్ తోట సర్వే చేయడానికి వచ్చిన అధికారులను గ్రామస్తులు అడ్డుకున్న ఘటన బుధవారం రాయపోల్ మండల కేంద్రంలో చోటు చేసుకుంది.స్థానికులు తెలిపిన వివిరాల ప్రకారం రాయపోల్ మండల కేంద్రంలో 720 సర్వే నంబర్‌లో 15.20 ఎకరాల భూమి ఉంది.ఇది నిజాం కాలంలో జాగీర్దార్లపేరిట భూమి ఉంది. ఆనంతరం అక్రమంగా మాధవాచారి అనే వ్యక్తి తన పేరు మీదికి మార్చుకున్నాడని గ్రామస్తులు తెలిపారు.అనంతరం మాధవాచారిజలంధర్ రెడ్డికి భూమిని విక్రయించాడు. జలంధర్‌రెడ్డి ఇటీవల గవర్నర్ పేరు మీద ఐదె ఎకరాల భూమిని మండల కేంద్రంలో వివిధ ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించుకోవానికి దానంగా రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చారు. అయితే ఈ భూమి మొత్తం గ్రామస్తులు తమ గ్రామానికి చెందిందని తెలుపుతున్నారు.బుధవారం రాయపోల్ మండల కేంద్రంలో సర్వే సిబ్బంది భూమికి సంబంధించిన హద్దులను గుర్తించేందుకు పోలీసు బందోబస్తు మధ్య అధికారులు సర్కార్ తోటకుచేరుకున్నారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు అక్కడికి వెళ్లి సర్వేను అడ్డుకున్నారు.దీంతో వారి మధ్య కొద్ది సేపు తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది.అంతకుముందు పలువురు మహిళలతో పాటు గ్రామస్తులను గజ్వేల్, జగదేవ్‌పూర్ పోలీసుస్టేషన్‌లకు తరలించారు. ఈ సందర్భంగా ఆర్డీవోను వివరణకోరగా ఇది వ్యక్తులకు సంబంధించిన భూమి అని మూడు రోజుల సమయం ఇస్తున్నామని ఆలోపు మీ దగ్గర ఉన్న పత్రాలను కోర్టులో సమర్పించి స్టేతెచ్చుకోవాలని తెలిపినట్లు తెలిపారు.లేని పక్షంలో యాధావిధిగా సర్వే నిర్వహిస్తామని తెలిపినట్లు ఆర్డీవో తెలిపారు



సర్కార్ తోటలో మోహరించిన పోలీసులు. అధికారులు. గ్రామస్తుల దృశ్యం

# ఆటో డ్రైవర్‌లకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

**-సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు కడారి నాగరాజు**
**-నర్సాపూర్‌లో ఆటోల భారీ ర్యాలీ**
**-చౌరస్తాలో ఆటోలతో డ్రైవర్ల ధర్నా రాస్తారోకో**



నర్సాపూర్ చౌరస్తాలో ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటు ఆటోలతో పాటు ధర్నా రాస్తారోకో నిర్వహిస్తున్న ఆటో డ్రైవర్‌లు తదితరులు

**నర్సాపూర్, డిసెంబర్ 20, ప్రభాతవార్త:**
ఆటోలనే ఉపాధిగా నమ్ముకొని కుటుంబాలను పోషించుకుంటున్న ఆటో కార్మికుల బతుకులు అధోగతి పాలయ్యాయని ఈ ఆటో డ్రైవర్లకు ఉపాధి అవకాశాలు ప్రభుత్వం కల్పించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు అన్నారు. బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో నర్సాపూర్‌లో 100 ఆటోలతో భారీ ర్యాలీ నిర్వహించి చౌరస్తాలో డ్రైవర్లతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కడారి నాగరాజు మాట్లాడుతూ మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడంతో అనేక మంది ఆటో డ్రైవర్లు ఉపాధిని కోల్పోతున్నారని అన్నారు.వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లను గుర్తించి వారి సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభత్వం ఆటో డ్రైవర్ల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సిఐటియు ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆటో కార్మికులు ఆంజనేయులు, నాగభూషణం, రాజు, బిక్షపతి, కుమార్, లక్ష్మణ్‌గౌడ్, ఖదీర్, సత్యనారా యణ, నందు, రాములు, మహేశ్, మునీర్, రామాగౌడ్ పాల్గొన్నారు.

# పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ

**కొల్చారం, డిసెంబరు 20, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని సంగాయిపేట గ్రామంలోని పాఠశాలను బుధవారం ఎంఈఓ నీలకంఠం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో ముగ్గురు ఉపాధ్యాయులు విధులు నిర్వహించాల్సి ఉండగా ఒక ఉపాధ్యాయుడు సెలవులో ఉండగా మరో ఉపాధ్యాయుడు పక్క పాఠశాలకు ఒక రోజు డిప్యూటేషన్‌పై వెళ్లడంతో ఒక ఉపాధ్యాయులే పాఠశాలలో బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఉపాధ్యాయులు విధిగా ప్రార్థనలో పాల్గొనాలని ఎంఈఓ సూచించారు. ఎస్ఎల్ఎన్‌కు అనుగుణంగాబోధిస్తూ విద్యార్థులకు అన్ని సామర్థ్యాలు సాధించుటకు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థుల హాజ రును ఎఫ్ఆర్ఎస్‌లో నమోదు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఉపేందర్‌రెడ్డి, సిఆర్‌పి రాములు పాల్గొన్నారు.



పాఠశాలను తనిఖీ చేస్తున్న ఎంఈఓ నీలకంఠం

# రామానుజన్ స్ఫూర్తితో ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

**-జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్‌రెడ్డి**

**సిద్దిపేట అర్బన్, డిసెంబర్ 21, ప్రభాతవార్త :**
రామానుజన్ స్ఫూర్తితో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని బక్రిచెప్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు బుధవారం గణితమేళా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా గణిత మేధావికి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ భారతదేశం గర్వించ దగ్గ గొప్ప మేధావులలో శ్రీ శ్రీని వాస రామానుజన్ ఒకరని తెలిపారు. అయన జీవితాన్ని అదర్శంగా తీసుకొని ఉన్నత లక్ష్యంతో విద్యాభాస్యం చేయాలన్నారు. గణితం ద్వారా వేగం కచ్చితత్వం అనే ఏ లక్ష్యాలను విద్యార్థులు అలవర్చుకొని తమ జీవితంలో విజయాలను అందు కోవాలన్నారు. ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో నాణ్యమైన విద్య అందించడం కోసం ప్రభుత్వ పాఠశాలలో అనేక సౌకర్యాలను కల్పిస్తూ ఉత్తమ విద్యాబోధన చేస్తుందన్నారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలన్నారు. అనంతరం విద్యార్థులచే తయారుచేసి ప్రదర్శించిన గణిత ప్రదర్శనలను అయన తిలకించి విద్యార్థులను అభినందించారు. విద్యార్థుల ప్రదర్శనలపై పలు అసక్తికరమైన ప్రశ్నలను వేసి విద్యార్థులను ప్రోత్సహించారు. కార్యక్రమాన్ని నిర్వహించిన హెచ్ఎం నాగేందర్‌రెడ్డి, గణిత ఉపాధ్యాయురాలు సుహాసిని, సునీతలను అయన అభినందిస్తూ అనేక వినూత్న కార్యక్రమాలను నిర్వహించి విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీయాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ సంధ్య, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గందె నరేష్, పూర్ణచందర్‌రావు,అనిల్‌కుమార్,సుహాసిని, శ్రీశైలం, రమాదేవి, లక్ష్మయ్య, సునీత, అగయ్య, శ్రీకాంత్, సరిత, భూలక్ష్మీ, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు ప్రద ర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.



రామానుజన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

## మన ఊరు మనబడి పనులు పరిశీలన

**హుస్నాబాద్, డిసెంబరు20, ప్రభాతవార్త**
పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో రూ 56 లక్షల వ్యయంతో జరుగుతున్న మన ఊరు మన బడి పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న బుధవారం రోజున సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేసి కాంట్రాక్టర్ నాణ్యతతో కూడిన పనులు త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలన్నారు.ఈ కార్యక్ర మంలో స్థానిక కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ వెంకటయ్య,ఎస్ఎంసి చైర్మెన్ శ్రీధర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



అధికారులు,కాంట్రాక్టర్‌లకు సూచనలు చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

# పోలింగ్ కేంద్రాలు మార్చాలి

**-మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి**

**పాపన్నపేట, డిసెంబరు 20, ప్రభాతవార్త:**
5వందల ఓటర్ల పైబడి ఉన్న పోలింగ్ కేంద్రాలను మార్చాలని కోరుతూ కేంద్ర ఎన్నికల సంఘానికి లేఖ రాసినట్లు మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్‌రెడ్డి తెలిపారు. మెదక్ నియోజకవర్గంలో 45 పోలింగ్ కేంద్రాలలో 5వందల కన్నా ఓటర్లు ఎక్కువగా ఉన్నారని తెలిపారు. 500 మందికి పైగా ఓటర్లు ఉన్న కేంద్రాలలో ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేందుకు ఇబ్బంది పడుతున్నారని గుర్తు చేశారు. పోలింగ్ కేంద్రాలను విభజించ అధనంగా పోలింగ్ కేంద్రాలను పెంచాలని, తక్కువ ఓటర్లు ఉన్న కేంద్రాలలో కలపాలని, ఫలితంగా ఓటర్లు సునాయాసంగా, ఇబ్బందులు, ప్రయాసాలకు లోనుకాకుండా ఓటును సద్వినియోగం చేసుకుంటారని తన లేఖలో ఎన్నికల అధికారికి గుర్తు చేసినట్లు వివరించారు.

## బాలవికాస స్వచ్ఛంద సేవా సంస్థ కార్యక్రమాలు అభినందనీయం

-మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న



వృద్ధులకు వస్త్రాలు,నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన దృశ్యం

**హుస్నాబాద్,డిసెంబరు20,ప్రభాతవార్త**

బాల వికాస స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న అన్నారు.బుధవారం రోజున అనాద వృద్దుల ఆదరణ దినోత్సవం సందర్భంగా బాల వికాస స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో అనాధ వృద్దులకు నూతన వస్త్రాలు,నిత్యవసర సరుకులను సంస్థ సభ్యులతో కలసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ కోఆర్డినేటర్ జ్యోతి మాట్లాడుతూ నేడు దాతల సహాయ సహాకారాలతో ఏడు సెంటర్లలో 500మంది వృద్దులకు నిత్యవసర వస్తులు పంపిణీ చేయడం జరిగిందన్నారు.వృద్దులకు వస్తున్న రూ2వేల ఫించన్లు సరిపోవడం లేదని ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.బాల వికాస వాటర్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కేదం లింగమూర్తి మాట్లాడుతూ సమాజానికి సేవ చేయాలనే ఉద్దేశంతో బాల వికాస సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు బాలక్క 22 రకాల సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న బాలక్కకు 86 సంవత్సరాలు వచ్చినా సంతోషంగా ఆరోగ్యంగా ఉండడం సంతోషకరమన్నారు.బాలక్క ఆశయాలలను స్పూర్తిగా తీసుకుని ప్రతీ ఒక్కరు ముందుకు సాగాలన్నారు.

## క్రీడల ద్వారా మంచి గుర్తింపు

-అక్కన్నపేట ఎస్ఐ తాండ్ర వివేక్



జిల్లా స్థాయి రోడ్‌రేస్ సైకిల్ ఎంపిక ప్రక్రియ ప్రారంభిస్తున్న ఎస్ఐ వివేక్

**అక్కన్నపేట,డిసెంబరు20,ప్రభాతవార్త**

క్రీడల ద్వార మంచి ఆరోగ్యంతో పాటు సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకోవచ్చని అక్కన్నపేట ఎస్ఐ తాండ్ర వివేక్ అన్నారు.బుధవారం మండలంలోని అంతకపేట గ్రామంలో జరిగిన జిల్లా స్థాయి 8వ రోడ్‌రేస్ సైకిల్ ఎంపిక పోటీలకు ముఖ్య అతిధిగా హాజరై సైక్లింగ్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంగపల్లి వెంకటనర్సయ్యతో కలసి జెండా ఊపి ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ ఆరోగ్యంతో పాటు ఆటలు అనే నినాదంతో ప్రతీ ఒక్కరు శరీరక వ్యాయామం చేయాలన్నారు.సైక్లింగ్‌లో సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నుండి అనేక మంది జాతీయ స్థాయిలో రానించారని గుర్తు చేశారు.సైక్లింగ్‌కు కేరాఫ్ అడ్రస్ హుస్నాబాద్ అన్నారు.ఈ కార్యక్రమంలో మండల నోడల్ ఆఫీసర్ గుగులోతు రంగా,అంతకపేట ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్,సైక్లింగ్ అసోసియోషన్ జిల్లా కార్యదర్శి చింతకింది శ్రీనివాస్,ఎస్ఎంసి చైర్మెన్ రజితరవి,ఖేలో ఇండియా శిక్షకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏఆర్ కానిస్టేబుల్ కుటుంబానికి అండగా ఉంటాం

-కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్



బాధిత కుటుంబీకులను పరామర్శిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్

**చిన్నకోడూరు, డిసెంబర్ 20, ప్రభాతవార్త:**

తన భార్యా పిల్లలను కాల్చి చంపి ఏఆర్ కానిస్టేబుల్ నరేష్ అత్మహత్య చేసుకున్న సంఘటన తనను ఎంతగానో కలిచివేసిందని జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్ పాటిల్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. బుధవారం మండల పరిధిలోని రామునిపట్లలో అయన దు:ఖసాగరంలో ఉన్న నరేష్ తల్లిదండ్రులను పరామర్శించి ఓదార్చారు. నరేష్ భార్య, ఇద్దరు పిల్లల చిత్ర పటానికి పూలమాలలు వేసి శ్రద్దాంజలి ఘటించారు. అనంతరం అయన మాట్లాడుతూ ఏఆర్ కానిస్టేబుల్ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. తన వద్ద గన్ మెన్‌గా విధులు నిర్వహిస్తున్న అకుల నరేష్ భార్య పిల్లలు హఠాత్తుగా మృతు ఒడిలోకి పోవడం విషాదకరమైన ఘటనగా గుర్తు చేసుకున్నారు. ఘటనకు కారణాలను తొందరగా విచారణ జరపాలని చిన్నకోడూరు ఎస్ఐ సుభాష్‌గౌడ్‌కు సూచించారు.

### బీఆర్ఎస్ పార్టీని వీడే ఆలోచనలో పలువురు నాయకులు

**బెజ్జంకి, డిసెంబర్ 20, ప్రభాతవార్త :**

పార్టీ అవిర్బావం నుంచి పార్టీ వెన్నంటే ఉంటూ ప్రత్యేక రాష్ట్ర సాధనలో పాల్గొన్న నాయకులు ఇటీవల జరిగిన పలు పరిణామాల దృష్ట్యా పార్టీని వీడాలనే అలోచనలో ఉన్నట్లు తెలుస్తుంది. మండల యువ నాయకులు సైతం పార్టీనీ వీడితేనే తమకు రాజకీయ భవిష్యత్తు ఉంటుందనే భావనలో ఉన్నారని సమాచారం. ఎదేమైనా ఇటీవల జరిగిన ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఓటిమి పాలైనప్పటి నుంచి పార్టీ కార్యక్రమాలకు కానీ ఇటీవల మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావును కలిసే క్రమంలో కానీ కొంత మంది నాయకులకు మాత్రమే సమాచారం తెలియజేసి మిగతా వారిని పక్కన పెట్టడంపై పలువురు నాయకులు అసంతృప్తిలో ఉన్నట్లు తెలుస్తుంది. పార్టీ కోసం అహర్నిశలు కష్టపడినా కొంత మంది ముఖ్య నాయకుల వ్యవహారశైలితోనే పార్టీకీ రాజీనామా చేయాలనే అలోచనలో ఉన్నట్లు తెలుస్తుంది.

### బాలవికాస స్వచ్ఛంద సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**బెజ్జంకి, డిసెంబర్ 20, ప్రభాతవార్త:**

బాల వికాస స్వచ్ఛంద సేవా సంస్థ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎంపిపి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒగ్గు దామోదర్ అన్నారు. బుధవారం అనాద వృద్దుల అదరణ దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని బెజ్జంకి క్రాసింగ్ వద్ద గల చర్చిలో బాల వికాస స్వచ్ఛంద సంస్థ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అయన పాల్గొని మాట్లాడారు. పేదలకు సేవ చేయడం జీవితానికి ఎంతో తృప్తినిస్తుందన్నారు. చర్చ్ ఫాధర్ ప్రశాంత్, సత్యం, సతీష్‌లతో కలిసి అయన మండలానికి చెందిన 40 మంది అనాధ వృద్దులకు నిత్యావసర సరుకులతో పాటు 25 కిలలో బియ్యం, నూతన దుస్తులు అందజేశారు. కార్యక్రమంలో బాల వికాస స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు అన్నమేరి తదితరులు పాల్గొన్నారు.



అనాధ వృద్దులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న దృశ్యం

# ఆధార్ కేంద్రాల్లో తప్పని తిప్పలు

-గంటల కొద్ది క్యూ లైన్‌లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాలింతలు, వృద్దులు

-ఎవరు ఏమైతే మాకేంటి అన్నట్లు పట్టించుకోని అధికారులు

కొత్తూర్, డిసెంబర్ 20, ప్రభాతవార్త : ఆధార్ కేంద్రాల్లో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్న వృద్దులు, బాలింతలు, చిన్నారులు పట్టించుకోని అధికారులు వివిధ రాష్ట్రాల నుంచి వలస వచ్చి ఇక్కడే స్థిరపడిపోయినవాళ్లు అధికంగా ఉండడంతో కొత్తూర్ మండలంలో కేవలం రెండు ఆధార్ కేంద్రాలు మాత్రమే ఉండడంతో ఇటీవల వివిధ పథకాలకు ఆధార్ వివరాలను అప్డేట్ చేసుకోవాలని ప్రభుత్వం సూచించడంతో వాటిలో విప రీతమైన రద్దీ నెలకొంటుంది. కొత్తూర్ పారిశ్రామిక ప్రాంతం కావడంతో వివిధ రాష్ట్రాల నుండి వలస వచ్చి ఇక్కడే స్థిరపడిపోయిన వాళ్లు అధికంగా ఉండడంతో పాటు ఇటీవలే పురపాలికగా కూడా మార్పు చెందడంతో జనసంచారం అధికంగా ఉంటుంది. ఉదయం 6గంటల నుండి లైన్‌లో నిలబడుతున్నారు. గంటల కొద్ది లైన్‌లో వేచి ఉండడంతో వృద్దులు, బాలింతలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనిపై అధి కారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారో అర్ధం కావడం లేదని ప్రజలు వాపోతున్నారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి ప్రజల ఇబ్బందులను తీర్చడానికి తగు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన ఎంపిటిసిలు



**తలకొండపల్లి డిసెంబరు20,ప్రభాతవార్త :** కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని బుధవారం హైదరాబాద్‌లోని అతని స్వగృహంలో తలకొండపల్లి మండలం ఎంపిటిసిలు కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేగా గెలుపొందిన నారాయణరెడ్డిని మొ దటి సారి ఫోరం అధ్యక్షుడు జోగు రమేష్,మండల ఉపా ధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డిల ఆధ్వర్యంలో కలిపి పుష్ప గుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేతో వారు మాట్లాడుతూ తల కొండపల్లి మండలానికి అధిక నిధులు కేటాయించి అభివృద్ధికి సహకరించాలని,మండలంలో మిగి లిపోయిన పనులను పూర్తి చేసేందుకు సహకరించాలని ఎమ్మెల్యేకు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తలకొండపల్లి మండలానికి ఎల్లవేళలా కృషి చేయనున్నట్లుహామీ ఇచ్చారు. ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు జోగు రమేష్,మండల ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి,అంబాజీ,తదితరులు ఉన్నారు.

# ఎన్నికలు జరిగి 20 రోజులు గడస్తున్నా

# కానరాని ప్రతిపక్షాలు




**ప్రజాక్షేత్రంలో దూసుకుపోతున్న కాంగ్రెస్**

**పంచాయతీ ఎన్నికలు సమీపిస్తుండటంతో పల్లెల్లో టెన్షన్.. టెన్షన్**

**అయోమయంలో సామాన్య నాయకులు, కార్యకర్తలు**

**పార్టీలను వీడే ఆలోచనలో పలువురు సర్పంచులు**

**షాద్‌నగర్, డిసెంబర్ 20, (ప్రభాతవార్త) :** అసెంబ్లీ ఎన్నికలు ముగిసాయి... పంచాయతీ ఎన్నికలు సమీపిస్తున్నాయి. కానీ ప్రతిపక్షాల నాయకులు ఇంకా ప్రజాక్షేత్రంలోకి రావడం లేదు... సార్వత్రిక ఎన్నికలు జరిగి 20 రోజులు గడుస్తున్న ఇంకా నాయకులు ఆ పరాభావాలను మర్చిపోలేక పోతున్నారు... గెలుపోటములు సమానంగా తీసుకొని ప్రజాక్షేత్రంలోకి ఎలా వెళ్లాలి, కింది స్థాయి నాయకులను, కార్యకర్తలను ఎలా చూసుకోవాలి, పార్టీని ఎలా నిలబెట్టుకోవాలి అనే ఆలోచనలు చేయాల్సిన నాయకులు ఇలా నీరుగారి పోయి ఉంటే ఇక సామాన్య నాయకులు, కార్యకర్తల పరిస్థితి ఏలా అన్నదే ఇప్పుడు నియోజకవర్గంలో ప్రశ్నగా మారింది... ? ప్రస్తుతం షాద్‌నగర్ నియోజకవర్గ పరిస్థితి ఓ సారి పరిశీలిస్తే....

**దూసుకుపోతున్న కాంగ్రెస్**

ప్రజాక్షేత్రంలో అధికార కాంగ్రెస్ పార్టీ నిత్యం ఏదో ఒక రకం కార్యక్రమాలతో దూసుకుపోతుంది. ఆ పార్టీ అభ్యర్థిగా వీర్లపల్లి శంకర్ గెలుపొందడం, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో నియోజకవర్గంలో కాంగ్రెస్ శ్రేణుల్లో నూతనోత్సహం వచ్చినట్లు అయింది. ఎటు చూసిన ఆ నాయకుల హడావిడే కనిపిస్తుంది. దీనికి తోడూ సహజంగానే నిత్యం ప్రజాక్షేత్రంలో ఉండే వీర్లపల్లి శంకర్ ఎమ్మెల్యేగా గెలుపొందిన తరువాత తన స్పీడును మరింత పేంచినట్లు స్పష్టమవుతుంది. ఇప్పటికే పలు గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, పేరున్న నాయకులు తమ అనుచరులతో కలిసి అధికార కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లే ప్రయత్నాలు సహితం చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం వచ్చినట్లు అయిందని పలువురు బాహటంగానే చర్చించుకుంటున్నారు. ఇదే స్పీడ్ కొనసాగిస్తే త్వరలోనే పార్టీ మరింత పటిష్ట స్థితికి చేరుకునే అవకాశం లేకపోలేదు.

**కనరాని ప్రతిపక్షాలు...**

నియోజకవర్గంలో గత రెండు పర్యాయాలు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అంజయ్యయాదవ్ ఘన విజయం సాధించడంతో బీఆర్ఎస్ పటిష్టంగా మారిపోయింది. కానీ ఈ దఫా ఎన్నికల్లో స్వల్ప ఓట్ల తేడాతో అంజయ్యయాదవ్ పరాజయం పాలు కావడంతో నియోజకవర్గంలో ఆపార్టీ నాయకులు ఒక్కసారిగా డీలా పడిపోయారు. ఎన్నికలు జరిగి నేటికి 20 రోజులు గడుస్తున్న ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎలాంటి కార్యక్రమాలు చేపట్టడం లేదు. అదేవిధంగా గడిచిన ఎన్నికల్లో బీజేపీ పార్టీ తరుపున బలమైనా నాయకుడైనా పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డికి టికెట్ ఇవ్వకుండా, కేవలం కొంత మంది కోసం అన్నట్లు వ్యవహరించి మరో నాయకుడికి టికెట్ ఇవ్వడంతో అసలుకే ఎసరుగా మారిపోయింది. సొంత పార్టీ నాయకులు, కార్యకర్తలే ఆ పార్టీకి ఓట్లు వేసుకోలేకపోయారు. నియోజకవర్గంలో గత రెండు సంవత్సరాలుగా క్రమంగా పుంజుకున్న బీజేపీ ఎన్నికల్లో పూర్తిగా కనుమరుగయ్యే పరిస్థితికి వచ్చింది. కేవలం ఆ పార్టీకి 8వేల ఓట్లు రావడంతో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు తీవ్ర మనస్థాపానికి గురయ్యారు. అదే సమయంలో మరో పార్టీపై నిలిచిన పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి 32వేల ఓట్లు సాధించి తాను ఎంత బలమైనా నాయకుడో బీజేపీకి తెలిసేలా చేశాడు. ప్రజలు ఇచ్చిన తీర్పును చూసిన తరువాత పార్టీలో చాలా మంది నాయకులు, కార్యకర్తలు బాధపడ్డారు. ఆ నాయకుడికే టికెట్ ఇచ్చినుంటే ఈ రోజు పార్టీ పరిస్థితి మరోలా ఉండేదని పలువురు బహటంగానే చర్చించుకుంటున్నారు. నియోజకవర్గంలో ఆయా పార్టీల నాయకులు ఓటమి పాలుకావడంతో క్రింది స్థాయి నాయకులు, కార్యకర్త లు పూర్తిగా డీలా పడినట్లు కనిపిస్తున్నారు. ఇదేవిధంగా కొనసాగితే బలంగా ఉన్న బీఆర్ఎస్, బీజేపీలు నియోజకవ ర్గంలో డీలా పడే పరిస్థితి ఉంది.

**వచ్చే పంచాయతీ ఎన్నికల్లో కష్టమే...**

రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు ముగిసిపోయి పంచాయతీ ఎన్నికలు సమీపిస్తున్నాయి. ఈ దఫా కాంగ్రెస్ పార్టీ గ్రామీణ ప్రాంతాల్లో అధిపత్యం చలాయించడానికి సిద్దమవుతుంది. మరో పక్క ప్రతిపక్ష పార్టీలైన బీఆర్ఎస్, బీజేపీ, తదితర పార్టీలు ఇంకా ప్రజాక్షేత్రంలోకి రాకపోవడంతో ఆ పార్టీలను నమ్ముకున్న నాయకులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నట్లు స్పష్టమవుతుంది. చాలా మంది నాయకులు అధికార పార్టీలోకి వెళ్లేందుకు మార్గాలు అన్వేషిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇదే విధంగా కొనసాగితే నియోజకవర్గంలో బలంగా ఉన్న బీఆర్ఎస్ పార్టీ ఒక్కసారిగా బలహీన పడే పరిస్థితి లేకపోలేదు.

అదేవిధంగా బీజేపీ పార్టీ నియోజకవర్గంలో పట్టు సాధించాలంటే వచ్చే పంచాయతీ ఎన్నికల్లో కొంత మేర రాణించాల్సిన అవసరం ఉంది. నాయకుడు అనేవాడు ప్రతినిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటేనే అతనికి, అనుచరులకు మానుగడ ఉంటుంది కానీ, ఎన్నికలు జరిగి 20 రోజులు పూర్తి అయిన ప్రతిపక్ష పార్టీలు ఇంకా ప్రజాక్షేత్రంలోకి రాకపోవడంతో ఆయా పార్టీలను నమ్ము కున్న చాలా మంది నాయకులు, కార్యకర్తలు నేడు అయో మయ పరిస్థితిలో పడ్డారు. ప్రతిపక్షాలు ఇదే విధంగా కొనసాగితే నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటున్న అధికార పార్టీ కాంగ్రెస్ నియోజకవర్గంలో మరింత పటిష్టంగా తయారవు దనడంలో సందేహం లేదు. మరి ఇకనైనా ప్రతిపక్షాలు ప్రజాక్షేత్రంలోకి వస్తాయో లేక ఓటమీని గుర్తు చేసుకుంటూ మరింత డీలా పడుతాయో వేచి చూడాల్సిందే...

# పార్లమెంట్ ఎన్నికలకు ఏర్పాట్లను సిద్ధం చేయాలి

**మేడ్చల్ జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచన**



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ గౌతమ్, అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, పలువురు అధికారులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 20, ప్రభాతవార్త**

త్వరలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికలకు సర్వం సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ ఆదేశించారు. బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశమందిరం నుంచి కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొని ఆ తరువాత అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. అయితే ముందుగ నగరం నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి రానున్న పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి అన్ని విధాలుగ సన్నద్ధం కావాలని సూచించారు. జిల్లా కలెక్టర్ గౌతమ్ వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న ధరఖాస్తులను పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గాల వారీగ ప్రతి రోజు సంబంధిత ఎన్నికల రిటర్నింగ్ అధికారులతో సమీక్షిస్తున్నానని, ఈ నెల 25లోపు అన్ని ధరఖాస్తులను పరిష్కరిస్తామని ఆయనకు కలెక్టర్ వివరించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలను ఖచ్చితంగ పాటిస్తామన్నారు. ఆ తరువాత జిల్లా కలెక్టర్ గౌతమ్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల తరహాలోనే పార్లమెంట్ ఎన్నికలను కూడ ప్రశాంతంగ నిర్వహించేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గం వారీగ నిర్వాహణ పరమైన ఏర్పాట్లపై దృష్టిని కేంద్రీకరించాలని ఈ నెలాఖరు వరకు నిర్దేశించిన అంశాలతో కూడిన వివరాలను సిద్దం చేసుకోవాలన్నారు. ఓటరు జాబితా పక్కాగ ఉండాలని, మార్పులు, చేర్పుల కోసం వచ్చే ధరఖాస్తులను వెంటవెంటనే పరిశీలిస్తు త్వరగా పరిష్కరించాలన్నారు. ఏమైనా సవరణలు ఉంటే చేసుకోవచ్చని, వచ్చె జనవరి 1నాటికి 18సంవత్సరాలు నిండిన వారు ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ కేంద్రాలు ఖరారు చేయాలని నిబంధనలకు అనుగుణంగ ఏర్పాట్లు చూడాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించాలని, భద్రతకు చర్యలు వంటి నివేధికలు వివరంగ అందజేయాలని కలెక్టర్ గౌతమ్ అధికారులకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, ఈఆర్ఓలు, ఎన్నికల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భారత్ గ్యాస్ ఏజెన్సీ సెంటర్ వద్ద బారులు తీరా మహిళలు

**ఈకెవైసీ (తంబ్) కోసం ఆధార్‌కార్డులతో**
**గ్యాస్ కనెక్షన్స్‌బుక్‌లతో విచ్చేస్తున్న మహిళలు**
**ప్రభుత్వం వంట గ్యాస్ రూ.500కు సిలిండర్**
**చివరి తేదీ గడువు అని ఏమి లేదు**
**ఎప్పుడైనా చేసుకోవచ్చన్న నిర్వాహకులు**



గ్యాస్ ఎజెన్సీ కేంద్రం వద్దకు ఇకెవైసీ కోసం భారీగా వచ్చిన మహిళలు

**శామీర్‌పేట, డిసెంబరు 20, ప్రభాతవార్త**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టటంతో ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగ త్వరలోనే 500 రూపాయలకే వంట గ్యాస్ సిలిండర్ వస్తుందని ఈకెవైసీ చేసుకోవటానికి శామీర్‌పేటలోని భారత్ గ్యాస్ ఎజెన్సీ కేంద్రంకు నిత్యం పెద్ద ఎత్తున మహిళలు చేరుకుంటున్నారు. ఇక మహిళలకు వంట గ్యాస్ సిలిం డర్ 500రూపాయలకే త్వరలోనే పంపిణీ జరుగు తుందన్న సమాచారంతో గ్యాస్ కనెక్షన్స్‌కు ఆధార్‌కార్డు తో గ్యాస్ పాసుబుక్‌ను ఇకెవైసీ (తంబ్) చేసుకోవటానికి బారులు తీరా వస్తున్నారు. అయితే శామీర్‌పేటలోని భారత్ గ్యాస్ ఎజెన్సీ డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి మహిళ లు పెద్ద సంఖ్యలో విచ్చేస్తుండటంతో ఈకెవైసీ చేయటానికి నిర్వాహకులు కూడ ఇబ్బందులు పడుతున్నట్లు తెలుస్తుంది. గత నాలుగైదు రోజుల నుంచి శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల్లో పలు గ్రామాల నుంచి మహిళలు భారత్ గ్యాస్ ఎజెన్సీ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ వద్దకు చేరుకుంటు ఉండటంతో మహిళలతో సందడి నెలకొంటుంది. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఆధార్‌కార్డుతో గ్యాస్ కనెక్షన్ ఉన్న పాసుబుక్ నెంబరుకు ఇకెవైసీ తంబ్ (వేలిముద్ర) చేసుకుంటేనే 500రూపాయలకు వంట గ్యాస్ సిలిండర్ వస్తుందన్న సమాచారంతో వందలాదిగ మహిళలు నిత్యం తరలివస్తున్నారు. శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల్లోని వివిధ గ్రామాల మహిళలు భారత్ గ్యాస్ ఎజెన్సీకి సంబంధించి గ్యాస్ కనెక్షన్స్ ఉన్న మహిళలు ఆధార్‌కార్డులతో, గ్యాస్ కనెక్షన్ పాసు బుక్‌తో భారీ సంఖ్యలో విచ్చేసి గంటల పాటు వేచి ఉంటున్నారు. అయితే భారీ సంఖ్యలో మహిళలు భారత్ గ్యాస్ కనెక్షన్స్ ఉన్న వారు విచ్చేస్తుం డటంతో ఇబ్బందిగ ఉందని అయితే రాష్ట్ర ప్రభుత్వం చివరి తేదీ అని చెప్పకున్నప్పటికీ ఇకెవైసీ (తంబ్) చేసుకోవటానికి వస్తున్నట్లు భారత్ గ్యాస్ ఎజెన్సీ డిస్ట్రిబ్యూటర్ పూర్ణచందర్‌రావు తెలిపారు. అయితే ఈకెవైసీ చేసుకోవటానికి చివరి తేదీ అంటూ ఏమి లేద ని, తొందర ఏమి లేదని, ఎప్పుడైనా చేసుకోవచ్చని నిర్వాహకులు పూర్ణచందర్‌రావు తెలిపారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఈకెవైసీ చేస్తున్నారు. గ్రామాల ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని పూర్ణచం దర్‌రావు పేర్కొన్నారు. మహిళలు ఈకెవైసీ కోసం వచ్చి ఇబ్బందులు పడవద్దని పలువురు సూచిస్తున్నారు. శామీర్‌పేట, మూడు చింతలపల్లి మండలాలకు సంబం ధించి సుమారు 12వేల వరకు వంట గ్యాస్ కనెక్షన్స్ ఉన్నట్లు, రోజుకు కేవలం 300మంది వరకు మాత్రమే ఈకెవైసీ జరుగుతుందని, దీనికి తొందర ఏమి లేదని గమనించాలని ఆయన స్పష్టం చేశారు. రోజువారీగ కొన్ని కొన్ని చేయటం జరుగుతుందన్నారు. అదే విధంగ ఇండియన్ గ్యాస్, హెచ్‌పి గ్యాస్ కనెక్షన్స్ ఉన్న వారు అల్వాల్‌లోని ఆయా కేంద్రాలకు మహిళలు వెళ్లి ఈకెవైసీ చేసుకుంటున్నట్లు తెలిపారు. హెచ్‌పి వారు కొందరి లబ్దిదారుల ఇళ్లవద్దకు వచ్చి ఈకెవైసీ చేస్తు న్నారని కూడ సమాచారం. తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని గ్రామాల వారు బొల్లారంలోని భారత్ గ్యాస్ ఎజెన్సీ కేంద్రానికి వెళుతున్నారు. శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల్లోని గ్రామాల వారు మాత్రం శామీర్‌పేటలోని భారత్ గ్యాస్ ఎజెన్సీకి మహిళలు విచ్చేసి ఈకెవైసీ చేసుకుంటున్నారు. ఈ నెలాఖరు నుంచి 500రూపాయలకే వంట గ్యాస్ సిలిం డర్ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వచ్చని ప్రచారం జరుగు తుండటంతో రోజు రోజుకు మహిళలు ఈకెవైసీ (తంబ్) కోసం కేంద్రాలకు రాక పెరుగుతుందని స్పష్టం అవు తుంది.

# చదువులో పాటు నైపుణ్యాన్ని ప్రదర్శించాలి : డిఎస్పీ శేఖర్‌గౌడ్

**తాండూరు, డిసెంబరు 20, ప్రభాతవార్త :**

విద్యార్థులు చదువుతో పాటు వారిలోని నైపుణ్యాన్ని ప్రదర్శించాలని తాండూరు డిఎస్పీ శేఖర్‌గౌడ్ అన్నారు. తాండూరు పట్టణంలోని అక్షర స్కూల్ విద్యార్థులు సైన్స్ ఫెయిర్‌లో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో ఎంపికయ్యారు. జాతీయ స్థాయి సైన్స్ ఫెయిర్‌కు వెళ్తున్న విద్యార్థులను తాండూరు డిఎ స్పీ శేఖర్‌గౌడ్ అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ.. విద్యార్థులు ఎల్లప్పుడు చదువుతో కుస్తీపడకుండా వారిలో ఉన్న నైపుణ్యాన్ని ప్రదర్శించాలని అన్నారు. సైన్స్ ఫెయిర్‌లో పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయికి ఎంపిక కావడం చాలా అభినందనీయమని కొనియా డారు. జాతీయ స్థాయి పోటీలో కూడా విద్యార్థులు రాణించా లని డిఎస్పీ శేఖర్‌గౌడ్ ఆకాంక్షించారు. మరోవైపు పాఠశాల యాజమాన్యం ప్రతినిధులు మాట్లాడుతూ.. తల్లిదండ్రుల ప్రో త్సాహంతోనే విద్యార్థులు ఉన్నతంగా రాణిస్తున్నారని అన్నా రు. పాఠశాల ప్రిన్సిపాల్ మోహన్ కృష్ణగౌడ్, యునూస్, శ్రీకాంత్, ప్రవీణ్, రవీందర్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉద్యోగ బాధ్యతల్లో సేవలు గుర్తుంటాయి

-సర్పంచ్ కిరణ్ కుమార్ చారి




వీడ్కోలు సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్ కిరణ్ కుమార్

**కొండపాక, డిసెంబర్ 20, ప్రభాతవార్త :**

ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్నపుడు విద్యార్థులకు బోధించి విద్య బోధన ఎప్పటికి గుర్తుంటుందని సర్పంచ్ పుల్లోజు కిరణ్ కుమార్ చారి అన్నారు. ఇటివల్ల మంగోల్ ఉన్నత పాఠశాల నుండి ఇతర పాఠశాలలకు బదిలీ పై వెళ్లిన పిజిహెచ్‌ఎం.సిహెచ్ రామ చంద్రం, ఉపాధ్యాయులు రవీందర్, నర్సింలును బుధవారం మంగో ల్ ఉన్నత పాఠశాలలో ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించి సన్మానించారు. బదిలీ పై మంగోల్ పాఠశాలకు నూతనంగా వచ్చిన ముగ్గురు ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...బదిలీ పై వెళ్లిన ఉపాధ్యాయులు మా గ్రామంలో పని చేసినపుడు విద్యార్థులను తీర్చిదిద్దారని ప్రశంసించారు. ఉద్యోగులకు బదిలీలు సహజమన్నారు. ఉపాధ్యాయులేదేశ భవిష్యత్ నిర్మా తలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దడమే కాకుండా దేశం యొక్క దశదిశ నిర్ణేతలని తెలి పారు. కార్యక్రమంలో బదిలీ పై వెళ్లిన పుటికి వారి సేవలను గు ర్తుంచు కుంటామన్నారు. కార్యక్రమంలో హెచ్ ఎం. బి.సత్తయ్య, ఎస్ఎంసి చైర్మన్, మాజీ అత్మ కమిటీ డైరెక్టర్ లగిశెట్టి కనకయ్య, శ్రీనివాస్ గౌడ్,అనిల్‌గౌడ్, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## పీఏసీఎస్ కోల్డ్ స్టోరేజ్, వ్యాపార సముదాయాలకు టెండర్ల ఆహ్వానం

**షాబాద్, డిసెంబర్ 20, ప్రభాతవార్త :**

షాబాద్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని సర్దార్‌నగర్‌లో ఏర్పాటు చేసిన కోల్డ్ స్టోరేజ్(శీతలగిడ్డంగి), వ్యాపార సముదాయాలను లీజ్‌కు ఇచ్చేందుకు ఆసక్తి గల వారి నుండి టెండర్లకు ఆహ్వానం పలుకుతున్నట్లు పీఏసీఎస్ చైర్మెన్ చల్లా శేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం పీఏసీఎస్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... ఈనెల 22నుండి వచ్చే నెల జనవరి 3వ తేది మధ్యాహ్నం 12గంటల వరకు ఆసక్తి గల వారి నుండి టెండర్లు స్వీకరిస్తామన్నారు. అదేరోజు మధ్యాహ్నం 2గంటలకు వచ్చిన టెండర్లను అందరి సమక్షంలో తెరవనున్నామన్నారు. ఈ టెండర్లలో అందరికంటే ఎక్కువగా డబ్బులు కోడ్ చేసిన వారికి వ్యాపారా సముదాయాలు లభించనున్నాయన్నారు. కోల్డ్ స్టోరేజీ కాలపరిమితి 2సంవత్సరాలుగా నిర్ణయించి, సంఘం అధికారులు నిర్ణయించిన డిమాండ్‌ల మేరకు సమ్మతించిన వారికి ఈ కోల్డ్ స్టోరేజీ లీజ్‌కు ఇవ్వనున్నామన్నారు. మరిన్ని వివరాలకు పీఏసీఎస్ కార్యాలయం షాబాద్ నందు సంప్రదించాలన్నారు.

**సకాలంలో రుణాలు చెల్లించాలి**

దీర్ఘకాలిక, స్వల్పకాలిక రుణాలను తీసుకున్న రైతులు సకాలంలో చెలిలంచి సంఘం అభివృద్ధికి తోడ్పాడాలన్నారు. దీర్ఘకాలిక రుణాలు తీసుకుని సకాలంలో చెల్లించని వారిపై సంఘం చట్టపరమైన చర్యలు తీసుకోనుందని తెలిపారు. బంగారంపై రుణం తీసుకు నేవారికి మా సహకార సంఘంలో తక్కువ వడ్డికి రుణాలు అందించే అవకాశం ఉందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సీఈవో శివకుమార్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## పోలీస్ స్టేషన్ తనిఖీ

**కొందుర్గు, డిసెంబర్ 20, (ప్రభాతవార్త) :** స్థానిక పోలీస్‌స్టేష న్‌ను షాద్‌నగరన అసిస్టెంట్ పోలీస్ కమీషనర్ రంగస్వామి బుధవారం తనిఖీ చేశారు. బుధవారం ఉదయం స్టేషన్‌ను సందర్శించిన ఏసీపీ రంగస్వామి షాద్‌నగర్ రూరల్ సీఐ లక్ష్మీరెడ్డితో కలిసి పోలీస్‌స్టేషన్‌కు సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం సిబ్బంది పనితీరును అడి గి తెలుసుకున్నారు. స్టేషన్ పరిసరాలను చూశారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ... రికార్డుల నిర్వహణ సబ్ ఇన్‌స్పెక్టర్‌తో పాటు సిబ్బంది పనితీరు పరిసరాల పచ్చదనం పరిశుభ్రత మంచిగా ఉందని అన్నారు.



వైశ్య సంఘం నేతలతో మాట్లాడుతున్న మాజీఎమ్మెల్యే హనుమంతరావు

## వైశ్యుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

### మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు

**రామాయంపేట, డిసెంబర్ 20, ప్రభాతవార్త :** వైశ్యుల సంక్షేమానికి, అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు తెలిపారు. మంగళవారం రామాయంపేట పట్టణానికి చెందిన 50 మంది వైశ్యులు ఎమ్మెల్యే రోహిత్‌రావును, తండ్రి, మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే హనుమంతరావును కలిసి తమ సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా రోహిత్‌రావు మాట్లాడుతూ ప్రజలు వారికున్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. మెదక్ నియోజకవర్గం అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరయ్యేలా కృషి చేస్తానని తెలిపారు. మెదక్ రోడ్డులో సంఘానికి 20 గుంటల భూమి ఉందని, అయితే దానికి దారి లేకపోవడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయనీ వైశ్య సంఘం నేతలు ఎమ్మెల్యే రోహిత్‌రావు దృష్టికి తీసుకువచ్చారు. అలాగే సిద్దిపేట రోడ్డు మల్లెచెరువు దగ్గర (తమ సంఘానికి ఒక ఎకరా 14 గుంటలు) స్మశాన వాటిక ఉందని, గతంలో రెవెన్యూ అధికారులు నోటీసులు ఇచ్చారనీ తెలిపారు. ఈ విషయంలో తమకు న్యాయం చేయాలని వారు కోరారు. దీంతో ఎమ్మెల్యే స్పందించి రామాయంపేట ఎమ్మార్వోకు ఫోన్ చేసి వివరాలు సేకరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైశ్య సంఘం నాయకులు తోట కిరణ్, ఎనిశెట్టి అశోక్, తోట లక్ష్మీపతి, తోట శ్రీనివాస్, కందుకూరి నరిసింహం, పబ్బ సత్యం, కందుకూరి శ్రీనివాస్, తోట దయాకర్, బొందుగుల రాజు, ఏటూరి రవి, డిబిఆర్ శంకరయ్య, ఎనిశెట్టి సంతోష్‌తో పాటు వారి కుటుంబ సభ్యులు ఉన్నారు.

## రామాయంపేటకు అదనంగా బస్సులు నడపండి

### మైనంపల్లి హనుమంతరావు

**రామాయంపేట, డిసెంబర్ 20, ప్రభాతవార్త :** పట్టణానికి తగినన్ని ఆర్టీసీ బస్సులు రావడం లేదని, ముఖ్యంగా రాత్రి పూట నాన్‌స్టాప్ వల్ల ప్రయాణికులు, ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు దృష్టికి తీసుకెళ్లారు. మంగళవారం సాయంత్రం మైనంపల్లి హన్మంతరావు రామాయంపేటకు వచ్చిన సందర్భంగా వారు కొద్దిసేపు ఆయనతో సమావేశమయ్యారు. మేడ్చల్, రాణిగంజ్ డిపోలో బస్సులు రామాయంపేటకు వస్తున్నాయని, ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఆదనపు బస్సులను నడిపించాలని కోరారు. అంతకుముందు ఆయన నిజామాబాద్ ఆర్ఎంకు ఫోన్ చేసి విషయం తెలియజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు చౌదరి సుప్రభాత్‌రావు, రమేష్‌రెడ్డి, యుగంధర్‌రావు, ఎనిశెట్టి అశోక్, సాకేత్‌రెడ్డి, నరేష్, పోచమ్మల నరేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేతకి సంగమేశ్వరుడి ఆదాయం రూ. 37 లక్షలు



కేతకి ఆలయంలో హుండీని లెక్కిస్తున్న దృశ్యం

**ఝరాసంగం, డిసెంబరు 20, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని శ్రీకేతకి సంగమేశ్వరస్వామి ఆలయ హుండీని బుధవారం లెక్కించారు. 90 రోజులపాటు ఆలయానికి వచ్చిన భక్తులు మొక్కుబడిలో భాగంగా సమర్పించుకున్న నగదును లెక్కించగా రూ. 36,92,873 వచ్చినట్లు ఇఒ శశిధర్ తెలిపారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ పర్యవేక్షణ అధికారి, కోహీర్ మండలం బడంపేట గ్రామంలోని ఈఓ విభూతి శివరుద్రప్ప పర్యవేక్షణలో, సిసి కెమెరాల నిఘాలో హుండీని లెక్కించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పూజారులు, సిబ్బంది, ట్రస్టు బాధ్యులు పాల్గొన్నారు.

## దత్తాత్రేయ ఆలయంలో 'అఖండ హరినామ సప్తహా'



నాగల్‌గిద్దలో దత్తాత్రి ఆలయంలో అఖండ హరినామ సప్తహా దృశ్యం

**నాగల్‌గిద్ద, డిసెంబరు 20, ప్రభాతవార్త:** దత్త జయంతిని పురస్కరించుకుని మండల కేంద్రమైన నాగల్‌గిద్దలోని దత్తాత్రి ఆలయంలో బుధవారం అఖండ హరినామ సప్తహా కార్యక్రమాన్ని ఆరంభించారు. హరికరి భజన మండలి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ప్రారంభించారు. హరినామ సప్తహా కార్యక్రమంలో గ్రామానికి చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మీర్జాపూర్‌లో న్యూట్రీషన్ దినోత్సవం



మీర్జాపూర్‌లో బాలింతలకు సూచనలు చేస్తున్న వైద్యులు

**న్యాల్‌కల్, డిసెంబరు 20, ప్రభాతవార్త:** మండలంలోని మీర్జాపూర్(బి) గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మీర్జాపూర్ వైద్య సబ్ సెంటర్‌లో బుధవారం విలేజ్ న్యూట్రేషన్ దినోత్సవంను నిర్వహించారు. గ్రామంలోని బాలింతలు, గర్భిణీ స్త్రీలతో సమావేశం అయి ఆరోగ్యానికై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెచ్ఈఓ మల్కాపురం మల్లికార్జున్, ఎంపిహెచ్ఏ దీపిక అవగాహన కల్పించారు. చిన్నారులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆశావర్కర్లు, అంగన్‌వాడిటీచర్లు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం : ఎస్ఐ

**న్యాల్‌కల్, డిసెంబరు 20, ప్రభాతవార్త:** సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందని ఎస్ఐ రామనాయుడు పేర్కొన్నారు. బుధవారం న్యాల్‌కల్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సెల్ ఫోన్‌లలో గుర్తు తెలయని వారితో అనవసర విషయాలపై చర్చించకూడదని, ఫోన్‌లలో వచ్చే లింక్‌లకు స్పందించవద్దని, ఓటిపిలు ఇతరులతో పంచుకోవద్దని, సదరు విషయాలను తమ కుటుంబ సభ్యులకు సైతం అవగాహన కల్పించాలన్నారు. సైబర్ నేరాలకు గురైతే వెంటనే పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్ఐ రామనాయుడు

# మంత్రి దామోదర్‌పై నిరాధారమైన ఆరోపణలు చేస్తే సహించం

### కాంగ్రెస్ నాయకులు

**టేక్మాల్, డిసెంబరు 20, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పల్వంచ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త భూమయ్యతో జరిగిన దళిత బంధు విషయంలో కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. బుధవారం టేక్మాల్ ప్రెస్‌క్లబ్‌లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ దళితబంధు విషయంలో ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజ నర్సింహపై జరుగుతున్న ఆరోపణలు అవాస్తవమని, నిరాధారమైన ఆరోపణలు చేస్తే సహించబోమన్నారు. అసలు ఆ భూమయ్య కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కాదని ఆయనకు పార్టీ ఏం సంబంధం లేదన్నారు. మంత్రిగా ఉన్న దామోదర్ రాజనర్సింహతో ఎవరైనా ఫోటోలు దిగుతారన్నారు. ఫొటో దిగినంత మాత్రన పార్టీ కార్యకర్తగా మారతాడా అని ఆయన ప్రశ్నించారు. బిఆర్ఎస్ పార్టీ కండువ కప్పుకొని ఉన్న కార్యకర్తను పనిగట్టుకొని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా మార్చడంవల్ల వారిపార్టీకి అంటిన బురదను పక్కవాళ్లకు రుద్దడం మంచి పద్దతి కాదన్నారు. అభివృద్ధిలో పోటీపడాలని ఇలా విమర్శలు చేస్తూ ఉనికిని చాటే ప్రయత్నం మానుకోవాల న్నారు. సమావేశంలో మండల నాయకులు సుధా కర్, మల్లారెడ్డి, సత్యనారాయణ, విష్ణువర్ధన్‌రెడ్డి, మజర్, కిశోర్, సాగర్, భూంరెడ్డి, పాపయ్య, రాం చంధర్, నర్సింహరెడ్డి, అనిల్, శివమల్లయ్య పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు



సంగాయిపేటలో బస్ షెల్టర్‌ను ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నేతలు

## సంగాయిపేటలో కాంగ్రెస్ జండా ఆవిష్కరణ

**కొల్చారం, డిసెంబరు 20, ప్రభావార్త:** మాజీ మంత్రి సునీతాలక్ష్మారెడ్డికి కాంగ్రెస్ పార్టీ జండా రాజకీయ జీవితాన్ని ప్రసాదించిందని డిసిసి అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులుగౌడ్ అన్నారు. పాలు తాగి రొమ్మును గుద్దినట్లుగా రాజకీయ భవిష్యతను ప్రసాదించిన కాంగ్రెస్‌ను వంచించి అధికారం కోసం బిఆర్ఎస్‌లో సునితా రెడ్డి చేరారన్నారు. మండలంలోని సంగాయిపేట, చిన్న ఘనపూర్ గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు బుధవారం పర్యటించారు. సంగాయిపేటలో కాంగ్రెస్ పార్టీ జండాను ఆవిష్కరించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గ్రామంలో సొంత నిధులతో నిర్మించిన బస్ షెల్టర్‌ను ప్రారంభించారు. చిన్న ఘనపూర్‌లో మత్స్య సహకార సంఘం చైర్మన్ మోర లక్ష్మయ్య, సొసైటి చైర్మన్ మంద నాగయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులను ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి, రాష్ట్ర నాయకులు సోమన్నగారి రవీందర్‌రెడ్డి, మండల అధ్యక్షులు నాగులగారి మల్లేశం గౌడ్, నాయకులు మరెల్లి అనిల్ కుమార్, పోతిరెడ్డిపల్లి శేఖర్‌రెడ్డి, రూపల నాయక్, రమేష్ నాయక్, గౌస్, మధుసూదన్‌రెడ్డి, నాగయ్య, మోరల్ లక్ష్మయ్య, దర్జీ రాజు, శివప్రసాద్ గౌడ్, తాటి సాయిబాబా, మాందాపూర్ మహేందర్‌రెడ్డి, మధు, ఆగం గౌడ్ స్వామి, సుల్తాన్ గారి కృష్ణ, పెద్ద లింగన్న గారి రాజు, కృష్ణ, మహేష్, ప్రవీణ్‌రెడ్డి, గిరి, నవీన్, యోహాన్, నవీన్, ప్రతాప్, జమ్మ, శేఖర్‌రెడ్డి, సంగన్నగారి ఆగంగౌడ్, బహుజన సమాజ్ జాగృతి సమితి వ్యవస్థాపకులు పుర్ర మహేష్, వార్డు సభ్యులు పిఎల్ రాజు, పుర్రసామి, సుల్తానగరికృష్ణ, సుల్తానాగారి నవీన్, చిన్నిగారి ప్రతాప్, జమ్లా నాయక్, శోభన్ బాబు, దుర్గారెడ్డిలు పాల్గొన్నారు.

## 23న విద్యుత్ సమస్యలపై ఫిర్యాదులు స్వీకరిస్తాం

**కొల్చారం, డిసెంబరు 20, ప్రభాతవార్త:** మండలంలోని విద్యుత్ వినియోగదారుల నుంచి ఈ నెల 23వ తేదీన విద్యుత్ సమస్యలపై ఫిర్యాదులను స్వీకరించనున్నట్లు మండల విద్యుత్ సహాయ ఇంజనీర్ మహ్మద్ ఆహ్మద్ అలీ తెలిపారు. 23న 33-11 విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద వినియోగదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. సభను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## జాతీయ స్థాయి పోటీలకు సాజన్ బాబు ఎంపిక

**పుల్కల్, డిసెంబరు 20, ప్రభాతవార్త:** జార్ఖండ్‌లో ఈ నెల 26, 27, 28వ తారీఖులలో జరిగే జాతీయ స్థాయి త్రోబాల్ పోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థి మండల పరిధిలోని బస్వాపూర్‌కు చెందిన సాజన్ బాబు ఎంపికైనట్లు పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన సాజన్ బాబును పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్థులు ప్రత్యేకంగా అభినందించారు.

## మృతురాలి కుటుంబానికి ఎంపిపి ఆర్థిక సహాయం

**మర్కుక్, డిసెంబర్ 20 ప్రభాతవార్త :** మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన కుమ్మరి సత్తమ్మ అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న ఎంపిపి పాండుగౌడ్ బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఎంపిపి పాండుగౌడ్ మాట్లాడుతూ మండలంలోని నిరుపేద కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. ఆయన వెంట చెక్కలి రాములు, జుట్టు సుధాకర్, మేకల శ్రీనివాస్, బోయిని లక్ష్మణ్, కుమ్మరి రాజు, రమేష్ ఉన్నారు.



బాధితుడికి సెల్‌ఫోన్‌ను అప్పగిస్తున్న ఎస్సై దామోదర్

## సిఈఐఆర్ టెక్నాలజీతో బాధితుడికి సెల్‌ఫోన్ అప్పగింత

**చేర్యాల,డిసెంబర్ 20, ప్రభాతవార్త**

పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను సిఈఐఆర్ టెక్నాలజీతో బాధితుడికి చేర్యాల ఎస్సై ఒడ్డాటి దామోదర్ బుధవారం అప్పగించారు. చేర్యాల మండలం ఆకునూరు గ్రామానికి చెందిన జాల సంజీవరెడ్డి తేది.28-07-2023 నాడు తన రెడ్‌మీ మొబైల్ ఫోన్ను పోగోట్టుకున్నాడు. ప్రభుత్వం నూతనంగా ప్రవేశపట్టిన వెబ్‌సై ట్లో ఫోన్‌కు సంబంధించిన ఐఎంఈఐ నెంబర్‌ను ఎంటర్ చేసి బ్లాక్ చేశాడు. దీంతో ఫోన్ దొరికిన వ్యక్తి దానిలో సిమ్ కార్డు వేసుకోవడంతో సంబంధిత వెబెసైట్లో అతని వివరాలతో కూడిన సమాచారం చేర్యాల పోలీసులకు చేరింది. అతని నుండి సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకుని, పోగొట్టుకున్న వ్యక్తిని పిలిపిం చుకుని చేర్యాల పోలీస్ స్టేషన్‌లో ఎస్సై దామోదర్ అతనికి అందించారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ ఎవరైతే ఫోన్ కోల్పోయిన వారు వెంటనే ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటి రిజిస్టర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న ఫోన్‌ను నేరుగా బ్లాక్ చేయవచ్చని, తద్వారా కోల్పోయిన ఫోన్ను తిరిగి తొందరగా పొందుతారని తెలిపారు. వారితో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్‌రావు ఉన్నారు.

## బిఆర్ఎస్ నేత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నేత

**కొల్చారం, డిసెంబర్ 20 ప్రభాతవార్త :** మండలంలోని అంసన్‌పల్లి గ్రామ బిఆర్ఎస్ నేత ఆది నాగేశ్వర్‌రావు కుటుం బాన్ని బుధవారం టిపిసిసి ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి కాంగ్రెస్ నేతలతో కలిసి పరామర్శించారు. ఈ నెల 12వ తారీఖున ఆది నాగేశ్వర్‌రావు మాతృమూర్తి ఆది లక్ష్మీబాయి గుండె పోటు తో కానరాని లోకాలకు తరలిపోయారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నేత ఆవుల రాజిరెడ్డి మెదక్ డిసిసి అధ్యక్షులు రాడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్, కొల్చా రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేష్ గౌడ్‌లతో కలిసి బుధవారం అంసన్‌పల్లికి చేరుకుని ఆది నాగేశ్వరరావును కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో టిపిసిసి నాయకులు సోమనగారి రవీంద ర్‌రెడ్డి, నాయకులు పోతిరెడ్డిపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యులు రూపులా నాయక్, రమేష్ నాయక్, ఉపాధ్యక్షులు గోవర్ధన్, శ్రీకాంత్, ఎనగండ్ల ప్రవీణ్‌రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు యేసురాజు, గ్రామ పార్టీ నాయకులు బొగ్గుల నర్సింలు, మాజీ ఎంపిటిసి సభ్యులు నారాయణ, గౌస్ పాల్గొన్నారు.



బిఆర్ఎస్ నేతను పరామర్శిస్తున్న కాంగ్రెస్ నేత రాజిరెడ్డి

# వరి నారుమడిలో రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

### -మండల వ్యవసాయాధికారి వసంతరావు

**జగదేవ్‌పూర్, డిసెంబర్ 20 (ప్రభాతవార్త):**

యాసంగిలో చలి ప్రభావంవల్ల వరి నారు పెరగకపోవడం, ఆకులు పసుపు, ఎరు పు రంగులోకి మారడంతో పాటు నారు చనిపోవడం జరుగుతుందని, వీటిపై రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయాధికారి వసంతరావు తెలి పారు. బుధవారం మండల పరిధిలోని చాట్లపల్లి, తీగుల్ గ్రామాలలో రైతులు పోసిన నారుమడ్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ నారుమడిలో సాయంత్రం వేళల్లో నీరు తీసివేసి పగటిపూట వెచ్చటి నీరు పెట్టాలని అన్నారు. రోజు సాయంత్రం ఒక అడుగు ఎత్తులో వెదురు బద్దలు అమ ర్చి దానిమీద సన్నని ప్లాస్టిక్ షీట్ లేదా కల్లాల పట్టాలతో నారుమడిమీద కప్పి మరుసటి రోజు ఉదయం తీసివేయాలని సూచించారు. జింకు లోపం వల్ల ఆకుల పై తుప్పు మచ్చలు ఏర్పడతాయని, కావున జింక్ సల్ఫేట్ రెండు గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. నారు ఆరోగ్యంగా పెరగడానికి యూ రియా వేస్తున్నప్పుడు ఒక కిలో యూరియాకి రెండు గ్రాముల కార్బండిజమ్ ప్లస్ మాంకోజబ్ మిశ్రమ మందును కలిపి పిచికారి చేయాలన్నారు. కాండం తొలుచు పురుగు, మోగి పురుగు భారి నుండి కాపాడుకోవడానికి కార్బోఫ్యూరాన్ 3జి గుళి కలు ఎకరాకు సరిపడే నారుమడికి ఒక కేజీ చొప్పున చల్లాలని తెలిపారు. చలి తీవ్రత ఎక్కువ ఉండి మంచుతో కూడిన వాతావరణం ఉన్నచో అగ్గి తెగులు ఆశిం చకుండా ముందు జాగ్రత్తగా ట్రైక్లోజోల్ 0.6 గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచి కారి చేయాలని రైతులకు సూచించారు.



వరి నారుమడిని పరిశీలిస్తున్న వ్యవసాయాధికారి వసంతరావు

# చేతులు లేని నిస్సాహాయుడికి ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ చేయూత

**రామాయంపేట, డిసెంబర్ 20, ప్రభాతవార్త :**

ప్రమాదవశాత్తు రెండు చేతులు పోగొట్టుకొని నిస్సాహాయ స్థితిలో ఉన్న ఒక వ్యక్తిని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు ఆదుకొని విజయవంతంగా ఆపరేషన్ చేయించారు. వివరాల్లోకి వెళితే.. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షురాలు, గవర్నర్ శ్రీమతి తమిళసైసౌందర్యరాజన్, అప్పటి మెదక్ జిల్లా అధ్యక్షుడు, కలెక్టర్ రాజర్షిషా ఆదేశాల మేరకు ఆరు సంవత్సరాలుగా ఆర్తులకు, అవసరం ఉన్నవారికి వివిధ రంగాలలో రెడ్‌క్రాస్ సొసైటీ సేవలందిస్తుంది. విద్యుదాఘాతంతో, ప్రమాదవశాత్తు రెండు చేతులు మడమ వరకు తొలగించడం జరిగిన నందిరి రవి రామాయంపేట పట్టణానికి చెందిన ఈనాలి ఫౌండేషన్, పూణే రోటరీ క్లబ్ జూబ్లీహిల్స్, జిల్లా 3150, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, మెదక్ వారి సహకారంతో నిర్వహించిన ప్రొస్తాటిక్ హాండ్స్ ఉచిత పంపిణీ శిబిరంను మహబూబ్ జూనియర్ కాలేజ్, ఫ్యాటెను సెంటర్, సికింద్రాబాద్‌లో నిర్వహించిన శిబిరానికి రాజశేఖర్ రెడ్డి గడచిన 26వ అక్టోబర్ మాసంలో రవిని తీసుకునిపోగా, కొలతలు తీసుకొని నేడు కృతిమ రెండు చేతులను అమర్చడం జరిగింది. కాగా నందిరి రవి తన రోజువారి దినసరి కార్యక్రమాలను కూడా చేసుకోలేని దుస్థితిని గ్రాహించిన సామాజిక సేవ కార్యకర్త శ్రీమతి మిట్టదొడ్డి సుగుణ అభ్యర్థన మేరకు రెడ్‌క్రాస్ మెదక్ శాఖ చైర్మెన్ లయన్ డాక్టర్ ఏలేటి రాజశేఖర్‌రెడ్డి పలు సేవాసంస్థలను, సేవారంగంలో ఆర్తులకు సేవలందిస్తున్న ప్రముఖులకు సంప్రదించి వినతిపత్రంలను పంపగా రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ వారి సహకారంతో క్లబ్ అధ్యక్షురాలు రోటిరియన్ జ్యోతిరెడ్డి, కార్యక్రమ నిర్వాహకులు రోటిరియన్ లక్ష్మి, శ్రీదేవి రాజేష్, గోపిరెడ్డి, నారాయణరావుల సహకారంతో ఈ ప్రొస్టటిక్ హ్యాండ్స్ ఉచిత పంపిణీ శిబిరంలో రెండు చేతులను అమర్చడం జరిగింది.



ఆపరేషన్ తర్వాత చేతులు అమర్చిన దృశ్యం

కాగా గత 8 మాసా లుగా కనీస అవసరాలను కూడా చేసుకోలేని చంద్రి రవిని చేతులు అమర్చిన తర్వాత అతని సంతో షాన్ని, కుటుంబంతో పంచుకోవడం చాలా సంతో షకరంగా ఉందని రెడ్‌క్రాస్ మెదక్ శాఖ సభ్యులు చాలా సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఇటువంటి సేవా కార్యక్రమాలను ఇకముందు కూడా కొనసాగిస్తామని, శక్తి వంచన లేకుండా ఆర్తులకు, మరియు అవసరం ఉన్నవారికి ఆరోగ్య శిబిరాలు, రక్తదాన శిబిరములు, పర్యావరణ కార్యక్రమాలను కొనసాగిస్తామని చైర్మెన్ రాజశేఖర్‌రెడ్డి తెలిపారు.



జాతరకు ముస్తాబవుతున్న ముత్యాలమ్మ, శీతలామాతా ఆలయం

## 23 నుంచి శ్రీముత్యాలమ్మ, పోచమ్మ జాతర ఉత్సవాలు

**నర్సాపూర్, డిసెంబర్ 20, ప్రభాతవార్త:** మండల పరిధిలోని అచ్చంపేట గ్రామంలో ఈ నెల 23 నుండి 26 వరకు మూడురోజులపాటు శ్రీ ముత్యాలమ్మ సహిత శీతలామాత జాతర ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ నెల 23 న శనివారం ఆలయ పురోహితులు హరిప్రసాద్‌శర్మ వేదమంత్రాలతో గణపతిపూజ, గురుపూజ, దేవాతా హ్వానం అమ్మవార్లకు మహాభిషేకం, హరతీ, మంత్రపుష్పం తీర్థప్రసాద వితరణ, 24న ఆదివారం సుప్రభాత సేవ, స్థాపిత పూజ, పోచమ్మ దేవత కళ్యాణం, బోనాల ఊరేగింపు,25 న సోమవారం సుప్రబాత సేవా, హరతీ, ఒగ్గుకథ,అగ్నిగుండాలు,సాయంత్రం బండ్ల ఊరేగింపు, గొర్రె పొట్టేళ్ళ బండి ఊరేగింపు, శ్రీ ప్రసన్న కోలాట మండలి వారి చే కోలాట ప్రదర్శన. 26 న మంగళవారం స్థాపితా దేవతా పూజ, సాయంత్రం పోతరాజు గావు పట్టుట, పాచిబండ్ల ఊరేగింపు, కోలాట ప్రదర్శన, రాత్రి అక్కమ్మ వీది బాగవతం వంటి కార్యక్రమాలుంటాయని వారు తెలిపారు. ఈమేరకు గ్రామ పరిసర మరియు మండల పరిధిలోని గ్రామాల ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో తరిలి వచ్చి అమ్మవార్ల ఆశీర్వాదాలు పొంది ఈ జాతర ఉత్సవాలను విజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ సభ్యులు,గ్రామస్తులు కోరారు.

## రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షుడిగా వంజరి సుధాకర్



వంజరి సుధాకర్‌ను సన్మానిస్తున్న రేషన్ డీలర్లు

**నర్సాపూర్, డిసెంబర్ 20, ప్రభాతవార్త:** రేషన్ డీలర్ల సంఘం మండల కమిటీని బుధవారం నర్సాపూర్‌లోని టిఎన్జీవో భవన్‌లో జిల్లా అధ్యక్షుడు ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రేసన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షుడిగా వంజరి సుధాకర్‌ను ఎన్నుకోగా ప్రధాన కార్యదర్శిగా రవిగౌడ్, గౌరవ అధ్యక్షుడిగా నర్సింలు, ఉపాధ్యక్షులుగా గోవర్ధన్‌రెడ్డి, రమేశ్‌గౌడ్, కోశాధికారిగా దశరథ, సహాయ కార్యదర్శులుగా రాజు, గోపాల్ గౌడ్, సభ్యులుగా వీరేశం, చందర్, సర్దార్, మల్లేషం, బిక్షపతి ఎన్నికయ్యారు. కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షులు జైపాల్, నాయకులు అశోక్, సంజీవరెడ్డి, శ్రీశైలం, ప్రభాకర్, రమేశ్‌గుప్త పాల్గొన్నారు.

## వధువు వివాహానికి పుస్తెలు, మెట్టెలు అందజేత

**రామాయంపేట, డిసెంబర్ 20, ప్రభాతవార్త :** మండల పరిధిలోని వెంకటా పూర్(ఆర్) గ్రామంలో పడమటి నీల-నర్సింలు కూతురు ఐశ్వర్య వివాహం బుధవారం జరిగింది. వివాహానికి ప్రముఖ సంఘ సేవకుడు వెంకుగారి రాజిరెడ్డి పుస్తె మట్టెలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వధువు తల్లిదండ్రులు వెంకుగారి రాజిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## బాధిత కుటుంబసభ్యులకు మైనంపల్లి పరామర్శ



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మైనంపల్లి హనుమంతరావు

**చిన్నశంకరంపేట, డిసెంబర్ 20,ప్రభాతవార్త:** చిన్నశంకరంపేట మండలం శాలీపేట గ్రామంలో అన్న సత్యనారాయణ తమ్ముడు ఆంజనేయులును హత్యచేసిన విషయం తెలుసుకున్న మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు బుధవారం బాదిత కుటుంబాన్ని పరామర్శించాడు. న్యాయం జరిగేలా చూస్తానని, కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటానని భరోసా కల్పించారు. ఆయన వెంట పట్టణ సర్పంచి రాజిరెడ్డి, గంగా నరేందర్, మేడి గణేష్ తదితరులున్నారు.

## శమరిమలకు అయ్యప్ప దీక్షాపరులు

**చౌటకూరు, డిసెంబరు 20, ప్రభాతవార్త:** అయ్యప్పస్వామి దీక్షాపరులు బుధవారం చౌటకూరు నుంచి శబరిమలకు పయనమయ్యారు. గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఇరుముడులు కట్టుకుని శబరిమలైకు బయలుదేరారు. అయ్యప్పదీక్షాపరులకు గురుస్వామి ఇరుముడులు కట్టారు. గ్రామం నుంచి ఏర్పాటు చేసుకున్న వాహనంలో అయ్యప్పస్వామి దీక్షాపరులు స్వామివారిని స్మరిస్తూ శబరిమలైకు తరలివెళ్లారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**పాపన్నపేట, డిసెంబరు 20, ప్రభాతవార్త:** మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాలకు ఈనెల 21న విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని మండల ట్రాన్స్కొ ఏఈ నర్సింలు తెలిపారు. మండల పరిధిలని మిన్‌పూర్‌లోని 132 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్‌లో పలు మరమ్మతులు నిర్వహిస్తున్నందున 21న మధ్యాహ్నం 1 గంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నామన్నారు. వినియోగదారులు విద్యుత్ అధికారులు సహకరించాలని నర్సింలు వివరించారు.

## విద్యార్థులు చదువుపై దృష్టిసారించాలి

**పాపన్నపేట, డిసెంబరు 20, ప్రభాతవార్త:** విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు సహకరించాల్సిన అవసరం ఉందని ప్రిన్సిపాల్ నర్సింలు అన్నారు. బుధవారం పాపన్నపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోషకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోషకులను ఉద్దేశించి ప్రిన్సిపాల్ నర్సింలు మాట్లాడుతూ రానున్న రెండు మాసాల్లో ఇంటర్ పరీక్షలు జరగనున్నాయని, అందుకు పోషకులు తమ చిన్నారుల చదువుపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కళాశాలలో విద్యార్థులు ఉపాధ్యాయుల పర్యవేక్షణలో 8 గంటలు ఉంటే పోషకుల పర్యవేక్షణలో ఇండ్లలో 16 గంటలు ఉంటారన్నారు. తమ చిన్నారులు సెల్‌ఫోన్‌లకు, ఇంటర్‌నెట్, టీవి, సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండేలా చూడాలన్నారు. ప్రతి రోజు తెల్లవారు జామునే లేచేలా పోషకులు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. విద్యార్థులు తీసుకునే ఆహారం, ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కళాశాలలో ప్రత్యేక తరగతులు కొనసాగుతున్నాయన్నారు. కళశాలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించే లక్ష్యంతో విద్యాబోధన చేశామని, అందుకు పోషకులు సైతం తమ వంతు సహకరించాలన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన పోషకులు, అధ్యాపకులు భాగ్యలక్ష్మి, శ్రీనివాస్, సంతోష్ కుమార్, ప్రవీణ్‌కుమార్, రమేష్, సంధ్యారాణి, విజయ్, రాములు, ఏలేందర్, వందన పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ నర్సింలు